జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 8 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 3

# గర్భిణీలకు సాధారణ ప్రసవాలను పెంచండి

– ఐటీడీఏ పీవో బి. రాహుల్



*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి ):*

గిరిజన మహిళలకు సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా సంబంధిత డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల టెస్టులు ఉచితంగా చేయాలని, సిబ్బంది రోగుల వద్ద నుంచి డబ్బులు ఆశించకూడదని సూచించారు. చిన్నపిల్లలకి పౌష్టికాహార లోపం లేకుండా పిల్లలందరికీ పౌష్టికాహారం అందియాలని హాస్పిటల్ సూపర్డెంట్ ఎం రామకృష్ణ కి సూచించారు.

## అధికారులు చొరవ చూపరా.!

### నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం





# వీధి కుక్కల... స్వైర విహారం..!



2 లో..

## వీధి కుక్కలను నియంత్రించండి సార్...

◆ టేకులపల్లి, ప్రజాజ్యోతి

వీధికుక్కల దాడిని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. వీధి కుక్కల దాడుల నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలపై పకడ్బందీగా తీసుకొని వీధి కుక్కల నియంత్రణలో ఎటువంటి సంస్థల నుండి జోక్యం లేకుండా వీధి కుక్కలని త్వరగా నియంత్రించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. జంతు ప్రేమికులు ఉంటే ఉండవచ్చు కానీ మనుషులపై దాడి చేస్తుంటే, ఆ జంతు ప్రేమికులు ఎటు పోతున్నారు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అతి క్రూరంగా చిన్నపిల్లలపై విశిక్షణారహితముగా దాడి చేస్తూ చిన్నపిల్లలు గాయపరుస్తూ , ప్రాణాలను సైతం తీస్తున్నటువంటి ఈ యొక్క వీధి కుక్కలను నియంత్రణ చేపడితే ఎటువంటి తప్పు లేదని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.



# కిన్నెరసాని కాలువలో కలకలం రేపిన మొసలి

### భయం గుప్పిట్లో ఆ ప్రాంత ప్రజలు

*పాల్వంచ ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి*

పాల్వంచ లోని కెటిపిఎస్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి, మండలం లోని కిన్నెరసాని రిజర్వాయర్ నుండి నీటిని తరలించే కాలువలోఓ మొసలి శుక్రవారం కల కలం రేపింది. స్థానికుల, ప్రత్యేక్ష సాక్షుల కధనం మేరకు వివరాలు ఈ విదంగా ఉన్నాయి. మండల పరిధి లోని కిన్నెరసాని లో గల రిజర్వాయర్ నుండి, పాల్వంచ లో ఉన్న కెటిపిఎస్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి అవసరమయ్యే నీటిని ప్రత్యేకంగా దీని కోసమే తయారు చేసిన కాలువల ద్వారా తరలిస్తుంటూరు. అయితే శుక్రవారం

మిగతా 2 లో...

# స్వర్ణకవచ అలంకారంలో దర్శనమిచ్చిన రామయ్య

2 లో...



# సమయ పాలన పాటించాలి...



*బూర్గంపహాడ్,ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి ):*

మారుమూల ప్రాంత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే డాక్టర్లు మరియు సిబ్బంది సమయపాలన పాటించాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశించారు.శుక్రవారం మండలంలోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలోని ఓపి మరియు డెలివరీ, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.రోగులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.పీహెచ్సీకి వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పీహెచ్ సి లోనే సరైయిన వైద్యం అందించేలా చూడాలని, రోగనిర్ధారణ పరీక్షల కొరకు బయట ల్యాబ్ లకు ఎవరిని రెఫర్ చేయకూడదని సూచించారు.రోగ నిర్ధారణ పరీక్షలు కూడా పి హెచ్ సి లోనే చేయాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళమని ఎవరిని ప్రోత్సహించకూడదని, రోగుల పట్ల వైద్య సిబ్బంది దురుసుగా ప్రవర్తించకూడదని, గర్భిణీ స్త్రీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, సిజేరియన్ ఆపరేషన్ కాకుండా నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, నార్మల్ డెలివరీల సంఖ్య పెరగాలని, ఆసుపత్రిలో పాము కాటు, కుక్క కాటు మరియు ఇతర జబ్బులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు బయట మందులు కొనుగోలు కొరకు ఎవరిని పంపకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చైతన్య, పీహెచ్సీ డాక్టర్లు సాహితి, మధుబాల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారంకై చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

### ఐఎఫ్టియు రాష్ట్ర నేత డి. ప్రసాద్ పిలుపు ఇచ్చారు



**టేకులపల్లి, ఫిబ్రవరి 07,(ప్రజాజ్యోతి :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక మునుపు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం టేకులపల్లి లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఊకే సురేష్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు కాంగ్రెస్ పార్టీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 20న చలో హైదరాబాదును జయప్రదం చేయాలని కోరారు. హమాలి, సింగరేణి,మోటార్,అంగన్వాడి. ఆశ,మధ్యాహ్న భోజన, ఓబి, తదితర కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని వారు ఆరోపించారు. అదేవిధంగా ప్రజలకు 6 గ్యారెంటీలను వాగ్దానం చేసి 7వ వాగ్దానం ప్రజాస్వామ్యం పరిరక్షణ కాపాడుతానని అన్నారని కానీ నేడు ప్రజాస్వామ్యం పరిహాసం చేయబడుతుందని ఆయన అన్నారు.అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికార లో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడడం పాలక పార్టీలకు అలవాటైందని అట్టి విషయాన్ని కార్మిక వర్గం అర్థం చేసుకొని ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. అధికారం కోసం అనేక నెరవేర్చలేని వాగ్దానాలు ఇచ్చి గెలిచిన తర్వాత వాటిని విస్మరించడం పాలక పార్టీలకు అలవాటైందని దీనిని కార్మిక వర్గం అర్థం చేసుకోవాలని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్మిక సమస్యల పరిష్కారం కొరకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 20న సంఘటిత. అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బోడా మంచ, జె .ప్రసాద్, బి మహేష్,భరోత్, బన్నీ, బి. బాల,బి.బిచ్చు ,బి . రవి,శ్రీరాములు ,చిన్న, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల ఎర్రయ్య,మూడు బిచ్చు,సురేష్, తార్యా , లింగ తదితరులు పాల్గొన్నారు .

## విద్యుత్ సరఫరాలో అంతరాయం



**టేకులపల్లి, ఫిబ్రవరి 07,(ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలంలో రెండవ శనివారం విద్యుత్ మరమ్మతులు ఉన్న కారణంగా టేకులపల్లి సబ్ స్టేషన్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33/11కేవీ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల నిమిత్తం, విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. వినియోగదారులందరూ విద్యుత్ శాఖకు సహకరించాలని ఏ ఈ దేవా తెలిపారు.

## స్వర్ణకవచ అలంకారంలో దర్శనమిచ్చిన రామయ్య

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వారు స్వర్ణకవచ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం తదితర నిత్య పూజలు భక్తి ప్రపత్తులతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కళ్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా కళ్యాణం జరిపి, భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిన్నెరసాని కాలువలో కలకలం రేపిన మొసలి

(మొదటి పేజీ తరువాయి...)

కొంతమంది కాలువ వద్దకు తమ అవసరాలు తీర్చు కునేందుకు వెళ్లిన కిన్నెరసాని ప్రాంత ప్రజలకు కాలువలో మొసలి కనిపించడం తో ఒక్కసారి గా భయాందోళనకు గురైయ్యారు. విషయాన్నీ పక్కనే ఉన్న అటవీశాఖాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. పై అధికారుల సూచనల మేరకు కాలువలో ఉన్న మొసలిని కొంత మంది జాలరులు వల వేసి పట్టుకున్నారు. పట్టుకున్న మొసలిని అటవీ శాఖాధికారులు తిరిగి కిన్నెరసాని రిజర్వాయర్ లో వదిలి వేశారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సహజంగా అయితే కిన్నెరసాని ప్రాంతానికి చెందిన కొంతమంది తమ అవసరాల కోసం కాలువ వద్దకు వచ్చి, స్నానాలు చేసి, బట్టలు ఉతుక్కొని వెళుతుంటారు. అంతే కాకుండా పర్యాటకులు, పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థులు కూడ కాలువ వద్దకు చేరుకొని స్నానాలు చేస్తుంటారు. మొసలి ముందుగానే కనిపించటం తో సరిపోయింది, లేకపోతే ఎంత పెద్ద ప్రమాదం జరిగేదోనని ప్రజలు అనుకుంటున్నారు. అసలు కాలువలోకి మొసలి ఎలా వచ్చిందో నన్న అనుమానాలు తలెత్తు తున్నాయి. రిజర్వాయర్ నుండి కేటీపిఎస్ కు నీటిని వదిలే దగ్గర వాల్స్ ఉంటాయి. మరి మొసలి ఎలా నీటిలోకి వచ్చి ఉంటుందో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం కిన్నెరసాని వద్దనే మొసలి కాలువలో కనిపించగా, గతంలో కరక వాగు గ్రామం వద్ద ఉన్న ఇదే కాలువలో కనిపించింది. మొసళ్ల ద్వారా పెను ప్రమాదం జరుగక ముందే అసలు ఈ మొసళ్ళు కాలువల్లోకి ఎలా వస్తున్నాయో.. అన్నా విషయాన్ని తెలుసుకొని ఆ దిశ గా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, పర్యటకులు సంబంధిత అధికారులను

# వీధి కుక్కలను నియంత్రించండి సార్

**టేకులపల్లి, ఫిబ్రవరి 06, ప్రజాజ్యోతి :**



వీధికుక్కల దాడిని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. వీధి కుక్కల దాడుల నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలపై పకడ్బందీగా తీసుకొని వీధి కుక్కల నియంత్రణలో ఎటువంటి సంస్థల నుండి జోక్యం లేకుండా వీధి కుక్కలని త్వరగా నియంత్రించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. జంతు ప్రేమికులు ఉంటే ఉండవచ్చు కానీ మనుషులపై దాడి చేస్తుంటే, ఆ జంతు ప్రేమికులు ఎటు పోతున్నారు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అతి క్రూరంగా చిన్నపిల్లల్లపై విశిక్షణారహితముగా దాడి చేస్తూ చిన్నపిల్లలు గాయపరుస్తూ , ప్రాణాలను సైతం తీస్తున్నటువంటి ఈ యొక్క వీధి కుక్కలను నియంత్రణ చేపడితే ఎటువంటి తప్పు లేదని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు సైతం వీధి కుక్కల నియంత్రణ చేపట్టకపోవడం దాగి ఉన్నటువంటి అంతర్యం ఏమిటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలాలలో, గ్రామాలలో, వీధులు కుక్కలకు నివాస స్థలాలు కావు, పౌరుల భద్రతే ప్రధానం ముందుకు నడుస్తూ వీధి కుక్కలను నియంత్రించాలని గ్రామ ప్రజలు ప్రాధేయ పడుతున్నారు. వివిధ ప్రాంతాలలో హింసాత్మక వీధి కుక్కలు శిశువులు,వృద్ధులపై క్రూరమైన దాడులు లెక్కలేనన్ని దిగ్భ్రాంతికరమైనవి. వీధి కుక్కల దాడుల నియంత్రణపై మార్గదర్శకాలు కచ్చితంగా ఆదేశాలను చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. మాంసం దుకాణాలు, ఫంక్షన్ హాళ్ల వారు మాంసాహారాన్ని ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై పడేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ వేగంగా చేపట్టాలి గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. స్కూల్స్ లో విద్యార్థులు వీధి కుక్కల పట్ల ఎలా వ్యవహరించాలన్న విషయాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తల్లిదండ్రులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాలు.. ఇలా కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఏ కుక్క కరిచినా ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిందే. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం. వీధి కుక్కలతో సమస్య లేకుండా చేసే బాధ్యత స్థానిక సంస్థలదే. ఈ విషయంలో సిబ్బంది తగిన చర్యలు తీసుకోవడం లేదనే గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలఉన్నత అధికారుల వివరణ కోరగా వీధి కుక్కలపై చర్యలు తీసుకోలేకపోతున్నామని బ్లూ క్రాస్, అనేక జంతు ప్రేమికులు సంబంధించిన సంస్థలు ప్రభుత్వ అధికారులనైనా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

## ఆయుష్ ఆధ్వర్యంలోయోగా శిక్షణ

### మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత పెరుగుతుంది ట్రైనర్ ప్రమీల

**జూలూరుపాడు, ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి )**



మండల కేంద్రంలో పాపకొల్లు రోడ్ లోగల సాయి ఎక్స్లెంట్ స్కూల్ నందు శుక్రవారం ఆయుష్ వారి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ యోగ ట్రైనర్ ప్రమీల మాట్లాడుతూ పిల్లలు మరియు పెద్దలు ప్రతిరోజు యోగా చేయడం వల్ల మెరుగైన ఏకాగ్రత ఏర్పడుతుందని అన్నారు. ధ్యానం వలన మానసిక ఒత్తిడి తగ్గటంతో పాటు ప్రశాంతంగా ఉండడానికి సహాయ పడుతుందని తెలిపారు. అదే విధంగా మానసిక దృఢత్వానికి, సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా రోజువారి యోగా వలన మెదడు పనితీరు మెరుగుపడుతుందని, రక్త రక్తపోటు తగ్గటం, ఊపిరితిత్తులు సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. యోగా మానసిక ఆందోళనను తగ్గించడంతోపాటు దీర్ఘకాలిక వెన్నునొప్పిని తగ్గిస్తుందని, మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెరను తగ్గిస్తుందని తెలిపారు. బరువు తగ్గడం, గుండెజబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేటి తరానికి యోగా ఎంతో అవసరం అన్నారు. యాంత్రిక జీవితంలాగా ప్రతి విద్యార్థిపై చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, దీంతో చిన్నతనం నుంచే గ్యాస్ ట్రబుల్, అనారోగ్య సమస్యలకు ఎక్కువ గురవుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని యోగా కార్యక్రమాలు సాయి ఎక్స్ లెంట్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:**

ఈనెల 9న ఖమ్మంలో జరగనున్న గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎల్. శ్రీనివాస్ కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 9న ఖమ్మంలో కృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలకు హాజరయ్యే గ్రామీణ వైద్యులు తప్పనిసరిగా తెల్ల షర్టు వేసుకొని రావాలని సూచించారు. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు రానున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మహాసభల అనంతరం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

# ఘనంగా జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి ):*




శుక్రవారం భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్ లో గల పెన్షనర్స్ భవనంలో టీ .యస్ .జి .ఆర్ .ఈ .ఏ యూనిట్ ఆధ్వర్యంలో యూనిట్ అధ్యక్షులు జి. భూషణరావు అధ్యక్షతన విశ్రాంతి ఉద్యోగులందరూ కలిసి ఘనంగా జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమని ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి తదుపరి నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదుపరి స్థానిక కార్యదర్శి జి. వెంకన్న వారి నివేదిక,కోశాధికారి ఎస్ హనుమంతరావు ఆర్థిక నివేదికలు సభ్యుల ముందు చదివి వినిపించారు అనంతరం అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి శరత్ మాట్లాడుతూ పెన్షనర్లు మెరుగైన పెన్షన్ పొందడానికి ముఖ్య కారణం నకార కాక ఆనాడు సుప్రీంకోర్టులో పెన్షనర్ల పట్ల న్యాయవాదుల వాదించి కేసును గెలిచే విధముగా చేసిన బృందం అందరిదీ కూడా అని వారిని కూడా మనం మరువలేమని తెలియ చేశారు . పెన్షనర్ల సమస్యల పట్ల పోరాటానికి, వారి డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నెరవేర్చడానికి రాష్ట్ర కార్యవర్గం కృషి చేస్తుందని, సదర సభ్యులంతా కూడా యూనిట్ కి సహకరించాలని పెన్షన్లర్లను అయన కోరారు . అనంతరం భద్రాచలం యూనిట్ తరపున సుమారు 18 మంది పెన్షనర్లు కు యూనిట్ కమిటీ సభ్యులంతా ఘనంగా సన్మానం చేసి సత్కరించారు . చివరగా జి. భూషణ రావు యూనిటీ సేవలు అందించడం అదృష్టమని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా,టీ .యస్ .జి .ఆర్ .ఈ .ఏ జిల్లా అధ్యక్షులు జి ఆర్ వెస్లీ, భద్రాచలం ఏ టీ ఓ పి. విష్ణు ,తిప్పనసిద్ధులు, గోళ్ళ భూపతి రావు, డా. విజయరావు, ప్రసాద్ రావు , ఆనంద్ కుమార్ ,టీ . యస్ .జి .ఆర్ .ఈ .ఏ యూనిట్ కమిటీ సభ్యులు అసోసియేట్ ప్రెసిడెంట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ సిహెచ్ నరసింహ జీ.వి సత్యనారాయణ ప్రచార కమిటీ సభ్యులు, జి.తులసి దాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు మాణిక్య కుమారి, ఎస్ కే బడే మియా లు, పెన్షనర్లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్లో ఘనంగా కమ్యూనిటీ హెల్పర్స్ కార్యక్రమం





*మణుగూరు, జనవరి 07, (ప్రజాజ్యోతి ):*

ఆరోగ్యకరమైన మెరుగైన సమాజ నిర్మాణంలో ప్రతి విభాగం, అందులో పనిచేసే ప్రతి వ్యక్తి అత్యవసరమే అని మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్, వంద పడకల ఆస్పత్రి సూపరింటెండెంట్ సునీల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్యనగర్లోని బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్ కమ్యూనిటీ హెల్పర్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు సమాజంలో కీలక విభాగాల్లో పనిచేసే అధికారులు వారు పనిచేస్తూ పని చేయించడం వల్ల సమాజంలో కలుగుతున్న మేలును వివరించారు. అదేవిధంగా అధికారులు, వైద్యులు, న్యాయవాదులు, పాత్రికేయులు, అగ్నిమాపక శాఖ, పోలీసులు, పోస్టాఫీస్ విభాగాల నుంచి అతిథులుగా హాజరై విద్యార్థులు తయారు చేసిన కమ్యూనిటీ హెల్పర్స్ స్టాల్స్ పరిశీలించారు. ఈ నేపథ్యంలో చిన్నారుల కమ్యూనిటీ హెల్పర్స్ వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ క్రమంలో అతిథులను పాఠశాల యాజమాన్యం రాంబాబు, రమ, గ్రీష్మ, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవిత, పాత్రికేయులు శ్యామ్, వినోద్ కుమార్, నరేశ్, మధు, జగన్నాధం, సుమలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆటవీ రక్షణపై అవగాహన



*టేకులపల్లి, ఫిబ్రవరి07, ప్రజా జ్యోతి :*

గిరిజన ప్రాంతాలలో ప్రజలకు ఫారెస్టు అధికారుల ఆధ్వర్యంలో అటవీ రక్షణపై అవగాహన కలిపించాలని సూచించిన ఫారెస్టు ఐఎఫ్ఎస్ డీఎఫ్వో జి. కృష్ణగౌడ్.



శుక్రవారం టేకులపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో టేకులపల్లి ఫారెస్టు రేంజ్ ఎస్ఆర్వో ముక్తార్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫారెస్టు ఐఎఫ్ఎస్ డీఎఫ్వో జి. కృష్ణగౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఆటవీ ప్రాంతాలలో ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభ సమయంలో ఆకురాలి ఎండిన ఆకులకు ప్రమాదవ శాత్తు ఫైర్ కలగకుండా చూడాలని సూచించారు. అలాగే బర్లగూడెం గ్రామంలో ఫారెస్టు అధికారుల ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన వాలీబాల్ పోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎఫ్ కోటేశ్వర రావు,డీ,సీ.ఎఫ్ ఎఫ్ఎవో దామోదరరెడ్డి పాల్గొన్నారు.

# హోలీ వుడ్ ను జయప్రదం చేయండి

## ఆరోరా విద్యాసంస్థల చైర్మన్ హరిబాబు

*పాల్వంచ, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి ):*



పాల్వంచ వచ్చే నెల 14 వ తేదీన జరుగు హోలీ వుడ్ ను జయప్రదం చేయాలని అరోరా విద్యా సంస్థల చైర్మన్ తాళ్లూరి హరిబాబు అన్నారు,శుక్రవారం పట్టణంలోని అరోరా కళాశాల లో పోస్టర్లను ఆవిష్కరించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలు మత సామరాస్యానికి ప్రతీకగా నిలుస్తాయని,అందులో హోలికి ఒక ప్రత్యేకత వుందని కుల,మతాలకు అతీతంగా చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకుంటారన్నారు,పాశ్చాత్య సంస్కృతిలో పండగల విలువలను తెలియజేసే ఉదేశ్యంతో మెట్రో నగరాలకే పరిమితమైన హోలీ వుడ్ సెలబ్రేషన్స్ ను కొత్తగూడెం పట్టణంలో మొట్టమొదటి సారి ఏర్పాటు చేసిన ఏమ్.కె.ఏ సోషల్ మీడియా ప్రమోటర్ గణేష్ ను అభినందించారు,హోలీవుడ్ కార్యక్రమానికి మావంతు గా పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు,ఈకార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్,గోగిళ్ళ గణేష్,బన్ను,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తూట్ మిని ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ లో లక్కీ డ్రాలో విజేతలైన వారికి బహుమతులు అందజేత



*పాల్వంచ, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి ):*



పాల్వంచ పట్టణ పరిధి ముత్తూట్ మిని ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ లో లోన్ తీసుకున్న కస్టమర్ లకు లక్కీ డ్రా కూపన్ ద్వారా విజేతలైన వారికి శుక్రవారం బ్రాంచ్ మేనేజర్ రమేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాల్వంచ బ్రాంచ్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ, తమ సంస్థలో లోన్ తీసుకున్న వారికి లక్కీ డ్రా కూపన్ ద్వారా విజేతలైన ప్రతి ఒక్కరికి ముత్తూట్ మిని గోల్డ్ లోన్ హెడ్ మేనేజ్మెంట్ ప్రకారం బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు,ముత్తూట్ మినీ కస్టమర్ లకు అతి తక్కువ వడ్డీతో లోన్ ఇవ్వడం జరుగతుందని,బ్రాంచ్ లో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది ప్రతి కస్టమర్ లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అతి తక్కువ వడ్డీ లకే లోన్ ఇవ్వడం జరుగతుందని తెలిపారు,ఈ సందర్భంగా బ్రాంచ్ సిబ్బంది, విజేతలుగా నిలిచిన కస్టమర్స్ ఆనందం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు

*టేకులపల్లి,ఫిబ్రవరి 07,ప్రజాజ్యోతి :*




ఇల్లందు వ్యవసాయ కమిటీ చైర్మన్ రాంబాబు ఆదేశాల మేరకు టేకులపల్లి మండలం టేకులపల్లి వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలలో వ్యవసాయ మార్కెట్ సిబ్బంది శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద రకరకాల వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారో తెలుసుకొని ఆ యొక్క సరుకుకు చెస్ కట్టే విధంగా వ్యవసాయ మార్కెట్ గ్రూప్లో అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి గుడి ప్రాంగణంలో శివాలయం విగ్రహ ప్రతిష్ట పూజలు

*పాల్వంచ, ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి ):*

పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురంలోని శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10 వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు,శుక్రవారం ప్రతిష్ఠామూర్తులకు జలాధివాసము కార్యక్రమం చేపట్టిన సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ,శివ,తదితరులు పాల్గొన్నారు

